www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 126 | గురువారం | 17.10.2024



# సొంత రాష్ట్రాలకు ఐఏఎస్‌లు

**ఏపీ, తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అధికారులు**

**రిలీవ్ చేయొద్దన్న పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు**

**క్యాట్ ఆదేశాలను సమర్థించిన న్యాయస్థానం**

**కేటాయించిన రాష్ట్రాల్లో ముందు చేరాలని సూచన**

**స్టే ఇస్తూ పోతే ఈ ఇష్యూ ఎన్నటికీ తేలదని వ్యాఖ్య**

**సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేసిన ఏపీ నుంచి వచ్చిన ఆఫీసర్స్**

**రిలీవ్ అయిన వారి స్థానంలో పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు**

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :** ఏపీకి వెళ్లకుండా తెలంగాణలోనే తమ విధులు కొనసాగించేలా ఐఏఎస్‌లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. క్యాడర్ వివాదంలో ఏడుగురు ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టులో షాక్ తగిలింది. తమ బదిలీలపై క్యాట్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులకు న్యాయస్థానంలో నిరాశ తప్పలేదు. ఆమ్రపాలి, రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ సహా ఏడుగురు ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం నలుగురు ఐఏఎస్‌లను రిలీవ్ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని

## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి



# మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం

**కాల్వలోకి దూసుకెళ్లిన కారు**

**ఏడుగురు అక్కడికక్కడే మృతి**

**మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు**

**ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**



**ప్రజానావ, మెదక్ బ్యూరో:** మెదక్ జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు. ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో

మిగతా 2లో..

# కాంగ్రెస్ సర్కార్ అంతా డొల్ల

- డైట్ చార్జీలు కూడా చెల్లించకపోవడం సిగ్గుచేటు
- ఇవి అంగీకరించకుండా బీజేపీ ఎంపీలపై ఆడిపోసుకుంటరా?
- ఇలా చేస్తే బీఆర్ఎస్ గతే మీకూ పడుతుంది
- రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ఈటల రాజేందర్

02



## గ్రూప్-1 అభ్యర్థుల నిరసన

- ప్రిలిమ్స్‌లో తప్పులు సవరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్

## తెలంగాణలో భారీ వర్షాలు

- నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం
- రాష్ట్రవ్యాప్తంగా వచ్చే 5 రోజులు వానలు
- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ శాఖ
- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

02



## కులగణన పారదర్శకంగా జరగాలి

02



# త్వరలోనే రైతు భరోసా

- రూ.7500 అన్నదాతల అకౌంట్లలో వేస్తాం
- ఈ నెలాఖరుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తాం
- కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై భారం మోపింది
- అప్పుడు ఆర్థిక వ్యవస్థను పాడు చేసి, ఇప్పుడు శ్రీరంగా నీతులు చెబుతుండ్రు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

02



# తెచ్చిన అప్పులన్నీ ఏమయ్యాయి ?

**రూ.80,500 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లినయ్**

**బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకే హైడ్రా**

**గుడ్డెద్దు చేనులో పడ్డట్టు కాంగ్రెస్ పాలన**

**ప్రధానిని విమర్శించే దమ్ము రేవంత్‌కు లేదు..**

**మోడీని చూస్తేనే సీఎంకు దడ పుడుతోంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

02



## ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

- జడ్జి లీవ్‌లో ఉండటంతో నాంపల్లి కోర్టు నిర్ణయం
- నవంబర్ 14న విచారణ

02

## మీరు చేసిన అప్పులకే రూ.56,440 కోట్లు కట్టాం

- సంక్షేమ పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేశాం
- బీఆర్ఎస్ హయాంలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు
- అప్పుల అప్పారావులా అప్పులు చేసి ఇప్పుడు నీతులా?
- మంత్రి సీతక్క కౌంటర్

02



# త్వరలోనే రైతు భరోసా

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే రూ. 31 వేల కోట్ల రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం నల్లగొండ ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత 5 ఏళ్లలో రైతులు ఏ బ్యాంకులో ఎంత రుణం తీసుకున్నా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం కేబినెట్ నిర్ణయించిందన్నారు. ఇప్పటి వరకూ 22 లక్షల రేషన్ కార్డులు కలిగిన రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నగదు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెలాఖరు నాటికి రేషన్ కార్డులు మిగిలిన 4 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. రూ. 2 లక్షల పైన రుణాల మాఫీపై షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ పంట కాలంలోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

**క్యాబినెట్ ఆలోచన పంటకు బీమా..**

అన్ని వ్యవస్థలు గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయ్యాయి. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై భారం మోపుతున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పాడు చేసిన వారు నేడు శ్రీరంగా నీతులు చెప్తున్నారు అన్నారు. వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. క్యాబినెట్ ఆలోచన చేసి రైతు పంటకు బీమా కూడా మనమే చేయాలని, పంట బీమా ప్రభుత్వమే ప్రీమియం కడుతుందన్నారు. ధాన్యం కొనుగోలులో దొడ్డు, సన్న రకాలు రైతులు సక్రమంగా తీసుకొని రావాలన్నారు. దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. అలాగే కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామని, సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రైతాంగానికి ఎలాంటి నష్టం లేకుండా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# సొంత రాష్ట్రాలకు ఐఏఎస్‌లు




(మొదటి పేజీ తరువాయి)

డీవోపీటీ తెలుగు రాష్ట్రాల ఐఏఎస్ అధికారులను ఆదేశించించిన విషయం తెలిసిందే.

**హైకోర్టు కీలక వ్యాఖ్యలు...**

డీవోపీటీ ఉత్తర్వులు సవాల్ చేస్తూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారుల పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు క్యాట్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని కోరింది. అయితే, తమకు ఇంకా ఆర్డర్ కాపీ రాలేదని అధికారుల తరపున న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఐఏఎస్‌ల పిటిషన్లను క్యాట్ అడ్మిట్ చేసుకుందని, ట్రైబ్యునల్‌లో నవంబర్ 4న విచారణ జరుగనున్నదని చెప్పారు. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. క్యాట్ ఆదేశాలను సమర్థిస్తూ ఐఏఎస్ అధికారుల పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. ఐఏఎస్ అధికారులు వెంటనే డీవోపీటీ కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని హైకోర్టు సూచించింది. బాధ్యతాయుతమైన అధికారులుగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అభిప్రాయపడింది.

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి...**

తెలంగాణ నుంచి ఏపీకి చెందిన నలుగురు అధికారులు ఇప్పటికే రిలీవ్ అయ్యారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పనిచేసిన ఆమ్రపాలి సైతం ఏపీ ప్రభుత్వంలో రిపోర్ట్ చేశారు. టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్.శ్రీధర్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని.. గాయపడిన డ్రైవర్ నామ్‌సింగ్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లికి చెందిన నామ్‌సింగ్ భార్య శాంతి (38), కుమార్తె మమత (12), అనిత (35), హిందూ (13), శ్రావణి (12), శివరాం (56), దుర్గి (45)లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..**

ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స, అవసరమైన సాయం అందించాలన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థుల నిరసన

**ప్రజానావ, తెలంగాణ బ్యూరో :**

గ్రూప్1 అభ్యర్థులు మరోసారి నిరసనకు దిగారు. గ్రూప్1 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. గతంలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పులు, జీవో 29 సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు నిరసన చేపట్టారు. గ్రూప్1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్లపై అభ్యర్థులు రావడంతో.. భారీగా పోలీసులను మోహరించారు. అభ్యర్థులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. గ్రూప్1 మెయిన్ పరీక్షలకు ఇటీవల హైకోర్టు అనుమతి ఇచ్చింది. గ్రూప్1 నోటిఫికేషన్లు సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో ప్రిలిమ్స్‌పై దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా ఈ నెల 21 నుంచి జరుగనున్నాయి. ప్రిలిమ్స్‌లోని ఏడు



ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్స్ హైకోర్టును ఆశ్రయించింది. వాటికి మార్కులు కలిపి మళ్లీ కొత్త జాబితా ఇవ్వాలని పిటిషనర్లు కోర్టును కోరారు. ప్రిలిమ్స్‌కి, రిజర్వేషన్ల జీవో 33, తదితర అంశాలపై మొత్తంగా గ్రూప్1పై హైకోర్టులో దాదాపు 15కిపైగా కేసులు నమోదయ్యాయి. వాటన్నింటిని కోర్టు కొట్టివేసింది. హైకోర్టు పిటిషన్లు కొట్టివేడయంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు

# విద్యామండలి ఛైర్మన్‌గా బాలకిష్టారెడ్డి

## పలు వర్సిటీలకు ఇన్‌చార్జి వీసీల నియామకం ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**ప్రజానావ, ఖైరతాబాద్ :**

గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ క్రమంలో ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ గా, వైస్ ఛైర్మన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రస్తుతం నల్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల ఇన్‌చార్జి వీసీలను సైతం మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇటీవల చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా ఏర్పడిన కోటి మహిళా కళాశాలకు ఇన్‌చార్జి వీసీగా ధనావత్ సూర్యను, బాసర ఐఐఐటీ ఇన్‌చార్జి వీసీగా ప్రొఫెసర్ గోవర్ధన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మహిళా యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా నియామకం అయిన ధనవాత్ సూర్య ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.



# కులగణన పారదర్శకంగా జరగాలి

## ఎమ్మెల్సీ కోదండరామ్

**ప్రజానావ, ఖైరతాబాద్ :**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల గురుకుల హాస్టల్స్ అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయ్యిందని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు, ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. బుధవారం నాంపల్లిలో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కుల గణనను స్వాగతిస్తున్నామని, ఇది పారదర్శకంగా జరగాలని కోరారు. కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడకు పోయిందో తెలియదని చురకలంటించారు కోదండరాం. ఆనాటి సర్వే వివరాలను ప్రజల ముందు పెట్టలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పచ్చ జెండా ఊపిన ప్రాజెక్టులు, పథకాలను ఇప్పుడు విమర్శిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి గానీ, దుర్భాషలాడటం మంచిది కాదని హెచ్చరించారు. మూసీ పునరుద్ధరణ అవసరమైన అద్భుతమైన కార్యక్రమమని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటామని, నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలని అభిప్రాయపడ్డారు.



# కాంగ్రెస్ సర్కార్ అంతా డొల్ల

**న్యూఢిల్లీ:**

అనేక రూపాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తేనే రాష్ట్ర ప్రభుత్వం ఈ మాత్రం సోకులు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ వద్ద అదనంగా ఒక్క రూపాయి ఖర్చు చేసే స్థోమత లేదని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. కేంద్రం నిధులు ఇవ్వడం లేదని దుమ్మెత్తిపోస్తున్నారని ఇంతకీ వీళ్లకు అవగాహన ఉందా లేదా అని ప్రశ్నించారు. తాను ఆర్థిక మంత్రిగా పని చేశానని, కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు కూడా ఓ రాష్ట్రానికి ప్రాధాన్యత మరో రాష్ట్రానికి తక్కువ ప్రాధాన్యత ఇవ్వదన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, నితిన్ గడ్కరీతో భేటీ అయిన వివరాలు వెల్లడించారు. అనేక రూపాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తేనే రాష్ట్ర ప్రభుత్వం ఈ మాత్రం సోకులు చేస్తోందని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ వద్ద అదనంగా ఒక్క రూపాయి ఖర్చు చేసే స్థోమత లేదని విమర్శించారు. ఈ విషయం అంగీకరించకుండా కాంగ్రెస్ నేతలు బీజేపీ ఎంపీలపై ఆడిపోసుకుంటున్నారని ధ్వజమెత్తారు.

**మంత్రులకు కోపాలేందుకో?**

రాష్ట్రంలో ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని వాటన్నింటిని ఒక్కటి చేయడం తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ కొత్తగా చేస్తున్నదేమి లేదన్నారు. ఉన్న స్కూళ్లను మూసివేయకుండా కొత్త భవనాలు, సరిపడా సిబ్బందిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం రెసిడెన్షియల్ స్కూళ్లకు డైట్ చార్జీలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఇది సిగ్గుచేటు అని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి డాంబికాలు మాట్లాడకుండా నేలమీదకు దిగి వచ్చి పేద పిల్లలు చదువుకునే హాస్టల్స్ కు అద్దెలు, డైట్ చార్జీలు చెల్లించాలని సూచించారు. సంవత్సరాల పాటు అద్దెలు చెల్లించకుండా హాస్టల్ బిల్డింగ్ లకు యజమానులు తాళాలు వేస్తే క్రిమినల్ కేసులు వేస్తామంటే ఇంతకంటే వెర్రితనం మరొకటి ఉండదా? దబాయింపులతో ప్రభుత్వాన్ని ఎప్పుడు నడపలేరన్నారు. ప్రభుత్వం డొల్లతనం అందరికి తెలిసిపోయిందని, మంత్రులు కోపానికి రావొద్దని హితవు పలికారు. గత ప్రభుత్వం కూడా ఇలాగే బెదిరిస్తే వారికి ఏం గతి పట్టిందో అందరం చూశామన్నారు.

# తెచ్చిన అప్పులన్నీ ఏమయ్యాయి?

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలకే రూ. 80,500 కోట్లు అప్పు చేసిందంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలో 10 నెలల్లో ప్రభుత్వం చేసిన అప్పుల్లో ఇదే తొలిసారి రికార్డ్ అని ఆయన పేర్కొన్నారు. అప్పు తప్పు అన్నోళ్లని.. ఇప్పుడు దేనితో కొట్టాలి అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలేవీ తీర్చలేదని అన్నారు. ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు అని చెప్పారు. మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు? అని ప్రశ్నించారు. రూ.80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా ? అని అడిగారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అని అన్నారు. అప్పు.. శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి...అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి ? అని అన్నారు. ముఖ్యమంత్రి తెస్తున్న అప్పుల అడ్రస్ ఎక్కడ? అని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా.. రైతు భరోసా వేయకుండా.., ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండా.. నెలలపాటు జీతాలు ఇవ్వకుండా.. ఇన్ని వేల కోట్లు ఏమైనట్టు ? ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు? అని నిలదీశారు.

**రాడార్ స్టేషన్‌త్ ఒక్క ఉద్యోగమూ రాదు..**

హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని వెల్లడించారు. ఏళ్లుగా నివసిస్తున్న పేదలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో పర్యటించి మురుగు నీటి శుద్ధి కేంద్రాల పనులను పరిశీలిస్తామన్నారు. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల మధ్య గొడవ జరిగిందన్నారు. తాము బస్తీల్లోకి వెళ్లి పార్టీ లీగల్ సెల్ ద్వారా బాధితులకు అండగా ఉంటామన్నారు. మూసీ విషయంలో ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని విమర్శించారు. మూసీ పరివాహక పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిల్డర్లు, వ్యాపారవేత్తలను బెదిరింపులకు గురి చేసేందుకే హైడ్రాను తీసుకువచ్చారని ఆరోపించారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకు వెళతామన్నారు. మూసీ నది పరీవాహక ప్రజలకు యాభై ఏళ్ల క్రితం ప్రభుత్వమే పట్టాలను ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేసిందన్నారు. ఇన్నాళ్లూ వారి చేత నల్లా బిల్లు, కరెంట్ బిల్లు కట్టించుకుందని తెలిపారు. ఇప్పుడు వచ్చి కనీసం నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూలుస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఒక్క ఉద్యోగమూ రాదన్నారు. పర్యావరణానికి నష్టం కలిగించే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడమేమిటని మండిపడ్డారు.



# తెలంగాణలో భారీ వర్షాలు

**ప్రజానావ, ఖైరతాబాద్:**

తెలంగాణలో మరో ఐదురోజులు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 21 వరకు పలు జిల్లాల్లో వానలు కురుస్తాయని వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చిమవాయువ్య దిశగా కదులుతుందని చెప్పింది. ప్రస్తుతం బంగాళాఖాతం చెన్నైకి తూర్పుఆగ్నేయంగా 320 కిలోమీటర్లు, ఏపీలోని నెల్లూరుకు 400 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని చెప్పింది. పశ్చిమవాయువ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మధ్యనున్న పుదుచ్చేరి, నెల్లూరు మధ్య గురువారం తెల్లవారు జామున చెన్నైకి దగ్గరలో తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఇక రాష్ట్రంలో బుధవారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురిసేందుకు అవకాశం ఉందని ప్రకటించింది. శుక్రవారం ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు పలుచోట్ల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

**ప్రజానావ, హైదరాబాద్:**

ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. బుధవారం జరగాల్సిన విచారణ నవంబర్ 14వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసు విచారణ జరపాల్సిన జడ్జి లీవ్‌లో ఉండటంతో నాంపల్లి కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో బుధవారం విచారణకు హాజరు కావాలని గత నెల 24న నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణకు సీఎం రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్లు హాజరు కావాల్సి ఉండగా.. కేవలం సండ్ర వెంకట వీరయ్య మాత్రమే హాజరయ్యారు. ఇక బుధవారం విచారణకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావాల్సి ఉండగా.. ఆయన ఇతర పనుల రీత్యా హాజరు కాలేదు. మరోవైపు జడ్జి కూడా లేకపోవటంతో విచారణను నవంబర్ 14వ తేదీకి వాయిదా వేశారు.

# మీరు చేసిన అప్పులకే రూ.56,440 కోట్లు కట్టాం

**ప్రజానావ, హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49 వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవడంతో పాటు, రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలు చెల్లించినట్టు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉపముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ. 49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56,440 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయితీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్ షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ. 54,346 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.



అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనపై

# నిరసన

**సికింద్రాబాద్, ప్రజానావ :**

సికింద్రాబాద్ కుమ్మరిగూడ లో ముత్యాలమ్మ దేవాలయంలో రెండు రోజుల క్రితం అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో నిందితులను శిక్షించాలని హిందువులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం రాత్రి సికింద్రాబాద్ నల్లగుట్ట కనకదుర్గ దేవి దేవాలయం వద్ద స్థానికులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. సనాతన ధర్మ బోర్డు కావాలని హిందువులను అగౌరవ పరిస్థితి ఊరుకునేది లేదని, తమకు న్యాయం కావాలని, ఆలయాల పై దాడులను ఖండిస్తున్నట్లు, దేవాలయాలను కాపాడాలని ప్లకార్డులను పట్టుకుని స్థానిక మహిళలు, చిన్న పిల్లలు నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ అధ్యక్షుడు నర్సింగరావు, బస్తీ వాసులు సాయి ప్రసాద్, సాయి ప్రకాష్, శంకర్, శ్రీనివాస్, శ్రీ గణేష్, సూర్య కళ, కృష్ణవేణి, అరుణ జ్యోతి, స్వప్నలతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజానావ, గన్నేరువరం:**

మండలంలోని గుండ్లపల్లి స్టేజి నుంచి మండల కేంద్రం గన్నేరువరం మీదుగా ఇల్లంతకుంట మండలం పోత్తూరు వరకు నిర్మిస్తున్న డబల్ రోడ్డు నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ పుల్లా దాస్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో సిసి మట్టి కంకర రోడ్ వెడల్పు, కల్వర్ట్ ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలోఎస్ ఈ లక్ష్మణ్,ఈఈ సాంభ శివరావ్ ,డి ఈ బాపురెడ్డి,ఏఈ రాజశేఖర్ పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

**ప్రజానావ, తంగళ్లపల్లి:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యతో పాటూ అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గదిలో విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? ఇతర వసతులు ఎలా ఉన్నాయి అనే వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గది భవనం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా 6 గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. టాయిలెట్స్ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలన్నారు. వంట చేస్తున్న తీరును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కాంపౌండ్ వాల్ చుట్టూ అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను వెంటనే శుభ్రం చేయాలని ఎంపీఓను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంఈఓ రాజు, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ్, వెంకటేశ్వర స్వామి తదితరులున్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**ప్రజానావ, సిరిసిల్ల:**



రైతులు నాణ్యమైన, ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వరి కోనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. బుదవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం, అవునూరు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా వ్యాప్తంగా 258 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, 17 శాతం కన్న తక్కువ తేమ ఉండేలా చూసుకోవాలని తాలు, రాళ్ళు, మట్టి గుల్లలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలన్నారు. వరి ధాన్యం కొనుగోలులో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు పాల్పడిన వారి పై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్డీ ఓ శేషాద్రి, అదనపు డీ ఆర్డీ ఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, రజిత, తహసీల్దార్ సురేశ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, సెంటర్ నిర్వాహకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ నిర్మాణానికి భూమి కేటాయించండి

**ఎమ్మెల్యే సత్యంకు వినతిపత్రం అందజేత**

**ప్రజానావ, గంగాధర:**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైస్ మిల్ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన భూమిని గంగాధర మండలం కొండయ్యపల్లి రెవెన్యూ పరిధిలోని ఆరు ఎకరాల భూమిని రైస్ మిల్లు కొరకు కేటాయించాలని బుధవారం కరీంనగర్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బాలగౌడ్ వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, డైరెక్టర్లు బెజ్జంకి కళ్యాణ్, పెంచాల చందు, బైరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ లని వెంటనే విడుదల చేయాలి

**ప్రజానావ, సిరిసిల్ల:**

రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూప్రభుత్వం ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని, కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ & పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని ,ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు సాత్విక్, రాహుల్ ,సాయి భరత్, శివ పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి



**సీపీఐ నేతల డిమాండ్**

**ప్రజానావ, గన్నేరువరం:**

గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాల్లో వెంటనే వడ్లు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వరి కోతలు మొదలై కేంద్రాలకు వడ్లు వస్తున్నాయని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలనీ ప రైతుల దగ్గర దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని వర్షాలు ఉన్నందున రైతు లకు దళారులు చెప్పిన రేటుకే వడ్లు ఇస్తున్నారని సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ కోరారు. నాయకులు మండల సహాయ కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం, కోశాధికారి ఘర్షకుర్తి శ్రీనివాస్, మండల నాయకులు కూన మల్లయ్య ,బోయిని మల్లయ్య, ఇప్పల్ల కనుకయ్య ,కూన కిష్టయ్య ,ఎండీ నాయిమ్ , రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**జంగపెల్లి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు**

**ప్రజానావ, గన్నేరువరం:**

గన్నేరువరం మండల పరిధిలోని జంగపల్లి హైస్కూల్ లో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ ( గంజాయి) వినియోగం, ప్రభావిత అంశాలు, నివారణ చర్య లపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలైతే మీతో పాటు మీ కుటుంబం సమాజంలో తలెత్తుకోలేదని, డ్రగ్స్ , గంజాయి అత్యంత ప్రమాదకరమని తెలిపారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో తిమ్మాపూర్ సీఐ కె.స్వామి, గన్నేరువరం ఎస్సై తాండ్ర నరేశ్, తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్సై బారతి, హైస్కూల్ ఎచ్ ఎం శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.





# ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి





- ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు
- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట్:**

పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు భేష్ అని, నేరాల నియంత్రణకు మరింత దృష్టి పెట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులకు సూచించారు. బుధవారం ఆయన ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసి సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు,అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి,కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయాఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని సూచించారు.అనంతరం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరంఎస్పీ.మాట్లాడుతూ.ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్పబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్,ట్రెని ఎస్.ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ప్రజానావ, బన్సీలాల్ పేట్:**

హైదరాబాద్ సిటీలో ఇటీవల కాలంలో వరసగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుండటం దారుణమని నిజాంపేట్ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం సికింద్రాబాద్ లోని కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. ఆలయాలపై దాడులు జరిగిన ప్రతిసారి నిందితుడు మానసిక రోగి అని ఒకసారి, దొంగతనానికి వచ్చాడని ఒకసారి పోలీసులు మత దురాంహకులను వెనకేస్తూ మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు కుమ్మరిగూడ ముత్యాలమ్మ టెంపుల్ కు వచ్చి, నిరసన తెలపాలని పొట్లకాయల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను గాయపరిచిన దుండగులను బహిరంగంగా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఆలయాలపై దాడులను సీరియస్ గా తీసుకోకపోతే, ఈ రోజు టెంపుల్ పై జరిగే దాడులు, రేపు హిందువులపై జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి హిందువు ఈ విషయమై ఆలోచించాల్సిన తరుణం ఇదే అని పేర్కొన్నారు.



దాదాపు 30 సంవత్సరాల నుండి ఏ ఎమ్మెల్యే చేయని పని ఎన్నికైన పది నెలల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక శ్రద్ధతో నరసింహులపల్లె, ముప్పిడి నరసయ్యపల్లె గ్రామపంచాయతీలకు బీటీ రోడ్డు కొరకై సీఆర్ఆర్ నుండి రూ. 3.28 లక్షల నిధులు మంజూరు చేయించిన సందర్భంగా బుధవారం చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు కాంగ్రెస్ నాయకులు తోట మల్లారెడ్డి, పబ్బతి తిరుపత్తి రెడ్డి, గ్రామప్రజల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజానావ, గంగాధర:**



రైతులు తాము ఆరుగాలం పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని ఘర్షకుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటుందని, కొనుగోలు చేసిన వారం రోజుల్లో ధాన్యం డబ్బులను రైతు ఖాతాల్లో జమ చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడంతో పాటుగా కోతలు లేకుండా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఎమ్మార్వో, మండలంలోని అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి

**ప్రజానావ, ఖైరతాబాద్:**



జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పీ ఆర్) కమిషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యూజే(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాల్లో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. ఏళ్లుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబీసీడీ వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# గోసంరక్షక్ ఆధ్వర్యంలో గోమాత వైభవం..గోవిజ్ఞాన పరీక్షలు

**ప్రజానావ, కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా గోసంరక్షక్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నగరంలోని కోరా( కోదండ రామా), గ్లోబల్స్ పాఠశాలల్లోని విద్యార్థులకు దేశవాలి గోవిశిష్టత, ఆధారిత, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమాల్లో గోమాత వైభవం, గోవిజ్ఞా నం వంటి పలు అంశాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడంతో పాటు పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు సంరక్షక్ సేవా సమితి ప్రతినిధి వుట్కూరి రాధాక్రిష్ణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గోసంరక్షక్ సేవా సమితి ప్రతినిధి వుట్కూరి రాధాక్రిష్ణ రెడ్డి మాట్లాడు తూ దేశ వ్యాప్తంగా దేశవాలి ఆవు, గోవిశిష్టత, ఆధారిత, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం వంటి పలు ఆధ్యాత్మిక, సాంప్రదాయ అంశాలపై ప్రజలకు, విద్యా ర్థులకు భావి తరాలకు విజ్ఞానం,చైతన్యం పెంపొందించి ప్రయోజనం చేకూర్చే విధంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు, కార్యక్రమాలలో గోవుల యొక్క విశిష్టత తెలియజేస్తూ గోవు ఆధారిత వ్యవ సాయం వల్ల గోవుల సంతతి పెరగటంతో పాటు భూసారం, నేల ఆరోగ్యం,పంట, ప్రజా ఆరోగ్యం పై విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి, విద్యా ర్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# నేడు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో క్షీర చంద్ర దర్శనం

**ప్రజానావ, వేములవాడ:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో క్షీర చంద్ర దర్శనం నిర్వహించనున్నారు. శ్రీ స్వామివారి ఆలయంలో ఆశ్వీజ శుద్ధ చతుర్దశి ఉపరి పూర్ణిమ బుధవారం జరుగుతుంది. క్షీరచంద్ర దర్శనం సందర్భంగా నిశీపూజ అనంతరం రాత్రి 10:05 ని.ల నుంచి కోజాగరి పూర్ణిమ వ్రతం (మహాలక్ష్మిపూజక్షీరచంద్రపూజ) అనంతరం క్షీరచంద్ర దర్శనం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భీమశంకర్ శర్మ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ప్రజానావ, వేములవాడ:**

నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆరెపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటిక్యాల వెంకటేశ్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన మంజరి రాధమ్మకు మంజూరైన రూ.22,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల లింగయ్య, మాజీ సర్పంచ్లు నవీన రాజు, సిలువేని మల్లేశం ఉన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం



**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీఓ రాజేశ్వర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఆర్2025 ఓటరు జాబితా డ్రాఫ్ట్ ఈ నెల 29న విడుదల చేస్తామని తెలిపారు. అదే విధంగా మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలపై చర్చించారు.

# పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు

**ప్రజానావ, సిరిసిల్ల:**

ఖరీఫ్ సీజన్ 2024 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ 2024 వరి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా తో, పీఏసీఎస్ ద్వారా 194, ఐకెపి ద్వారా 44, డిసిఎంఎస్ ద్వారా 8, మెప్మా ద్వారా 4 మొత్తం 250 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు, అధికారులు వివరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుతారు మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేయాలని, సదరు వాహనానికి జీ పీ ఎస్ సిస్టం ను ఏర్పాటు చేయాలని వాహనం నెంబరు డ్రైవర్ క్లీనరు ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.



**ప్రణాళిక ప్రకారం టోకెన్లు అందజేయాలి**

ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, సన్న రకం దాన్యం బ్యాగుల పై ఆ నెంబర్ మరియు ప్రత్యేకమైన గుర్తింపు కోసం స్టాంప్ వేయాలని, రైతులకు ముందస్తుగానే ప్రణాళిక ప్రకారం టోకెన్ లు అందచేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందించినారని కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని ,ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని,ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్ల మీద ధాన్యం ఆరబెట్టి , రోడ్డు ప్రమాదాల కు దారి తీయకుండా చూడాలన్నారు. రైతులకు టోకెన్ పద్ధతి లో మాత్రమే ధాన్యం సెంటర్ కు తీసుకొచ్చి, కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా కు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి సెంటర్ కు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ , పీడీ డీ ఆర్డీ ఏ శేషాద్రి, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, డీఎం సివిల్ సప్లై రజిత, డీసీఓ రామకృష్ణ, ఇన్‌చార్జి అగ్రికల్చర్ ఆఫీసర్ రామారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్‌ను కాంగ్రెస్ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేశ్, 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపారు. వీరివెంట సీనియర్ నాయకులు ఆకుల రాజు, భవాని రమేశ్, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

- ప్రజానావ, ఖైరతాబాద్

# ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ విద్య

జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**ప్రజానావ, చిన్న శంకరంపేట:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధన చేశారు విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వాళ్ళిచ్చిన సమాధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం సరిగాలేదని హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని, మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్, ఎస్టీ హాస్టల్ విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు సంబంధిత జిల్లా అధికారులను పంపించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు గణితం ఆంగ్లం సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ మెనూ ప్రకారం ఇవ్వాలని ఆయన సూచించారు. పాఠశాల ఆవరణలో టాయిలెట్లను పాఠశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని వెంటనే చేయాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవు దరఖాస్తు పెట్టకుండా ఎవరైనా గైర్హాజరయితే తప్పకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజారాణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**ప్రజానావ, జగదేవ్‌పూర్:**
స్థానిక సంస్థ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యురాలు రాములమ్మ శ్రీరాంరెడ్డి, నాయకులు కేశపురం నర్సింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి బుధవారం నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లోకి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంజుల మహేందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు లోకేష్, నాయకులు మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


# దసరా వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి



**ప్రజానావ, నార్సింగి:**
నార్సింగి మండల పరిధిలోని సంఖాపూర్ తాండాలో తాజా మాజీ సర్పంచ్ భూలక్ష్మి స్వగృహంలో బుధవారం దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై భూలక్ష్మి, రాజాసింగ్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగానరేందర్, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షుడు సన సత్యనారాయణ, గవలపల్లి మాజీ సర్పంచ్ యాదవరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్, ఏంఎస్ఏస్‌వో నాయకులు చందూయాదవ్, బాలకృష్ణగౌడ్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి అరుదైన గౌరవం

**విద్యార్థి దశ నుంచే పోరుబాట**
**ప్రజా సమస్యలపై పోరాటం**
**క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీలో గుర్తింపు**
**నేడు సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న కేడెం లింగమూర్తి**



**ప్రజానావ, దౌల్తాబాద్:**
విద్యార్థి దశ నుంచే పోరుబాట పట్టి దళిత బహుజనుల సమస్యలపై విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తూ హుస్నాబాద్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకులు కేడం లింగమూర్తి. విద్యార్థి నాయకుడిగా మొదలుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంచలంచలుగా ఎదిగి నేడు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న కేడెం లింగమూర్తి ప్రస్థానం. కేడెం ఎంకమ్మలక్ష్మయ్య దంపతులకు నలుగురి సంతానంలో మూడవ సంతానంగా 10 అక్టోబర్ 1964 కేడం లింగమూర్తి జన్మించాడు. డిగ్రీ బీఏ పూర్తి చేశాడు. వీరి సొంత గ్రామం పోచమ్మ వాడ, హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట.

## చేపట్టిన బాధ్యతలు..

కాంగ్రెస్ పార్టీలో చేరిన 31 అక్టోబర్ 1984 చేరాడు. 1980-81లో హుస్నాబాద్ హైస్కూల్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ ఇందుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, 1985 కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ శతజయంతి ఉత్సవాల్లో తన వంతు పాత్ర పోషించాడు.1988 గుంటూరు జిల్లా సూర్యలంకలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ శిక్షణ శిబిరంలో 10 రోజుల శిక్షణ తీసుకున్నారు. 1990 తిరుపతిలో జరిగిన ప్లీనరీ సభకు ట్రేన్డ్ కాంగ్రెస్ కార్యకర్తగా కమిటీకి అధ్యక్షులుగా పనిచేశారు.

1989-90 నుంచి నియోజకవర్గ (ఏసీడీపీ) అసెంబ్లీ కాన్స్టెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ మెంబర్‌గా పనిచేశారు.

1991లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పనిచేశారు.

1991 నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా 2006 వరకు పనిచేశారు.

2000 సంవత్సరం నుంచి 2016 వరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగారు.

2006 నుండి నాలుగు పర్యాయాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు.

2006 నుంచి 2011 వరకు హుస్నాబాద్ సర్పంచ్‌గా పనిచేశారు.

2007 నుంచి నేటి వరకు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

2018 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్లీనరీ సమావేశాలు తిరుపతి, కలకత్త, సూరజ్, కుందు, ఢిల్లీ, ముంబాయ్ జరిగిన జాతీయ స్థాయి సమావేశాలకు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీలో లింగమూర్తి చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం10 అక్టోబర్ 2024 రోజున సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రకటించారు. 17 అక్టోబర్ 2024 రోజున పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు.

## సామాజిక సేవాకార్యక్రమాలు..

హుస్నాబాద్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటులో లింగమూర్తి ఎంతో కృషి చేశారు. అలాగే హుస్నాబాద్‌లో అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించడంలో తన వంతు సహాయ సహకారాలు అందించిన వ్యక్తిగా నిలిచారు. 1988లో అంబేడ్కర్ హమాలీ సంఘం గౌరవాధ్యక్షులుగా, 1989లో అంబేడ్కర్ తాపీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా 2023లో హుస్నాబాద్ ఎలక్ట్రిషన్, ప్లంబర్ సంఘాల గౌరవాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2018లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటు జరిగినప్పుడు కరీంనగర్ జిల్లాలోనే హుస్నాబాద్ కొనసాగించాలని, హుస్నాబాద్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పరచాలని ఉద్యమం చేశారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఎత్తేవేసినప్పుడు తిరిగి తీసుకువచ్చే కార్యక్రమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి బస్సు యాత్ర పాదయాత్రల సందర్భంగా హుస్నాబాద్ అభివృద్ధి కోసం ఎన్నో ఆర్జీలు పెట్టిన నిస్వార్థ సేవకుడు కేడం లింగమూర్తి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన నాయకుడిగా హుస్నాబాద్ ప్రాంతంలో నిలిచారు. చిద్రమవుతున్న రైతుల బతుకులు బాగుపడాలంటే మేట్ట ప్రాంతమైన హుస్నాబాద్‌లో రిజర్వాయర్ కట్టాలని 2007లో ఎన్టీపీసీ బహిరంగ సభకు వచ్చిన అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అతిథి గృహంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైఎస్సార్ తప్పకుండా చేద్దామని మాట ఇచ్చారు. ముల్కనూర్ సొసైటీ బ్యాంక్ 50 సంవత్సరాల ఉత్సవాలకు వచ్చినప్పుడు 100 మీటర్ల బ్యానర్‌తో అపర భగీరథుడని ఊరేగింపు నిర్వహిస్తే వైఎస్సార్ దగ్గరకు పిలుచుకొని అభినందించాడు. అదే వేదికలో గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్‌ను ఇస్తున్నానని ప్రకటన చేయడం జరిగింది. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు ముంపు బాధితుల పక్షాన ధర్నాలు అరెస్టులు కోర్టు కేసుల్లో తనదైన శైలిలో పేదల కోసం తన వంతు పాత్ర పరిపూర్ణంగా పోషించారు. హుస్నాబాద్ అభివృద్ధిలో డిగ్రీ కాలేజ్,100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ కోసం హుస్నాబాద్ నియోజకవర్గానికి పరిశ్రమలు రావాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావాలని తద్వారా ఇక్కడి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తపనపడుతున్న ప్రజా నాయకుడికి అరుదైన గౌరవం దక్కింది. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ పదవి రావడంలో సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



**ప్రజానావ, చిన్న శంకరంపేట:**
చిన్న శంకరంపేట గ్రామపంచాయతీ పరిధిలోని పలు పరిసరాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. గ్రామంలోని మురుగు కాలువలు పరిశుభ్రంగా లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రైడే డ్రైడే కచ్చితంగా అమలు చేయాలని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామంలో నడుస్తున్న పారిశుధ్య పనులపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు పరిసరాల్లో మురుగు కాలువలు నిండి ఉండడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు సఫాయి కార్మికులతో మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామంలో దోమలు పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ లేకుండా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. వ్యాధుల బారిన పడకుండా తగులు జాగ్రత్తలు తీసుకోవాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీరు నిలువ ఉంచితే దోమలు పెరిగి వ్యాధుల బారిన పడతామని దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాధులు రావడం జరుగుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజారని, తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా ఎల్లమ్మ బోనాలు

## జోగిని అనురాధ, ప్రవీణ్‌గౌడ్‌లు బోనాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు



ప్రజానావ, శామీర్‌పేట: డోలు దరువు శివసత్తుల పూనకాలతో ఎంతో ఉత్సాహంగా శ్రీరేణుక ఎల్లమ్మతల్లికి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి 7వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి భోనాలను చేశారు. గ్రామం నుంచి రేణుక ఎల్లమ్మ తల్లి, మాతమ్మలకు రెండు బోనాలను గౌడ కులస్తులతో పాటు గ్రామంలోని భక్తులు బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. జోగిని అనురాధ, ప్రవీణ్ గౌడ్‌లు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరేణుక ఎల్లమ్మ బోనాలు



# ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

ప్రజానావ, చిన్న శంకరంపేట:

మెదక్ నియోజకవర్గంలోని బీటీ రోడ్లకు 15 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు బీటీ రోడ్లకు సంబంధించి మొత్తం 15 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, నియోజకవర్గంలోని ఏ పల్లె కూడా రోడ్డు లేకుండా ఉండకూడదని లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పాపన్నపేట మండలానికి మూడు కోట్లు, మెదక్ మండలానికి రెండు కోట్లు, హావెలి గణపురం మండలానికి రెండు కోట్లు, రామాయంపేట మండలానికి రెండు కోట్ల 50 లక్షలు, శంకరంపేట మండలానికి రెండు కోట్ల 50 లక్షలు, నిజాంపేట మండలానికి రెండు కోట్లు, నార్సింగ్ మండలానికి కోటి రూపాయలు, నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు.





కుత్బుల్లాపూర్ గాజులరామారం కు చెందిన మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా బీజేపీ యువమోర్చ కార్యవర్గసభ్యుడు మల్యం మణి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మీడియా తో మాట్లాడుతూ
ఈ రోజు ఉదయం ఎంఎల్ఆర్ఐటికళాశాలలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ సాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన యువ ఓటర్లచే నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఇన్చార్జ్ శ్రీ సిద్ధార్థ్ శుక్ల గారు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, మహేష్ లు విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒక్కంటి దయాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ జిల్లా కార్యదర్శి సతీష్ బాబు విజయ్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల యశ్వంత్ ప్రధాన కార్యదర్శి సాయి యాదవ్ మధు అభిమన్యు తదితరులు పాల్గొన్నారు

- ప్రజానావ, కుత్బుల్లాపూర్



# యాపిల్ ఫేస్ ప్యాక్ తో అందం రెట్టింపు

పోషకాలు అధికంగా ఉండే యాపపిల్ తింటే ఆరోగ్యానికి ఎంత మంచిదో మనందరికి తెలుసు. కానీ చర్మ సౌందర్యానికి కూడా యాపిల్ అద్భుతంగా పనిచేస్తుందన్న సంగతి మీకు తెలుసా? అవును యాపిల్ చర్మ సౌందర్యాన్ని పెంచే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మీ అందాన్ని రెట్టింపు చేసే అవసరమైన విటమిన్లు, పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. యాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ ఎ, జింక్, కాపర్ వంటి గుణాలు పుష్కలంగా లభిస్తాయి. యాపిల్ వృద్ధాప్య సమస్యల నుండి దూరం చేస్తాయి. మీ చర్మం పొడిబారకుండా చేస్తుంది. ముడతలు తగ్గిస్తాయి. ముఖం కాంతి వంతంగా మారుతుంది. యాపిల్‌తో ఫేస్ ప్యాక్ వేసుకోవడం ద్వారా చర్మం మృదువుగా తయారవుతుంది. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఓసారి యాపిల్‌తో ఈ ఫేస్ ప్యాక్‌లు ట్రై చేయండి.

### గ్లోయింగ్ స్కిన్ కోసం యాపిల్, పెరుగు , నిమ్మకాయ ఫేస్ ప్యాక్

ఒక చిన్న యాపిల్‌ను మెత్తగా పేస్ట్ లాగా తయారు చేయండి. అందులో టీ స్పూన్ పెరుగు, నిమ్మకాయ కలపి వాటిని బాగా మిక్స్ చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. ముఖం కాంతి వంతంగా మెరుస్తుంది.

### రోజ్ వాటర్‌తో యాపిల్ ఫేస్ ప్యాక్

తక్షణ గ్లో కోసం యాపిల్, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ ట్రై చెయ్యెుచ్చు. యాపిల్‌లో యాంటీ ఆక్సీడెంట్లు, యాంటీ మైక్రోబియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇందుకోసం యాపిల్ గుజ్జులో రెండు టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ కలపి ముఖానికి అప్లై చేయండి. 1015 నిమిషాల తర్వాత ముఖాన్ని గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకుంటే తక్షణమే మీ స్కిన్ మెరిసేలా చేస్తుంది. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

### యాపిల్, తేనె ఫేస్ ప్యాక్

ఒక చిన్న యాపిల్ గుజ్జులో టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి అప్లై చేయండి. ఆ తర్వాత ముఖాన్ని సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది. ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి.

### యాపిల్, అరటి, ఫేస్ ప్యాక్

ఒక చిన్న యాపిల్‌ను మొదట బాయిల్ చేయండి. అందులో ఒక చిన్న అరటి పండును తీసుకుని మెత్తగా పేస్ట్ లాగా తయారు చేయండి. ఈ మిశ్రమంలో టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి అప్లై చేయండి. ఆ తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

### యాపిల్, పాలు, తేనె ఫేస్ మాస్క్

యాపిల్ గుజ్జులో రెండు టేబుల్ స్పూన్ పాలు, టీ స్పూన్ తేనె కలిపి ముఖానికి అప్లై చేయండి. అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే మీ స్కిన్ కాంతివంతంగా





# ఫ్రిడ్జ్‌లో ఈ ఫుడ్స్ అస్సలు పెట్టొద్దు

ఫ్రిడ్జ్‌లో ఎటువంటి పదార్థాలు పెట్టాలి? ఎటువంటి పదార్థాలు పెట్టొద్దు? ఈ విషయం మీద చాలా మందికి ఓ క్లారిటీ ఉండదు. అందుకే ఏది పడితే అది ఫ్రిడ్జ్‌లో పెడుతుంటారు. అయితే అసలు ఎటువంటి పదార్థాలు రిఫ్రిజిరేటర్ లో పెట్టాలి? ఎటువంటివి పెట్టొద్దు? వంటి విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం..

### బంగాళదుంపలు

సగం కట్ చేసిన బంగాళదుంపలు లేదా తాజాగా ఉన్నవాటిని అయిన ఫ్రిడ్జ్‌లో పెట్టకూడదు. ఇలా పెట్టడం వల్ల దుంపల్లోని పిండి చక్కెరగా మారుతుంది. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదని వైద్య నిపుణులు అంటున్నారు.

### టమాటో

టమాటోలో కెరోటినాయిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. దీనివల్ల ఫ్రిడ్జ్‌లో పెట్టిన టమాటోల రంగు మారుతుంది. ఇలా మారిన టమాటోలను తినడం ఆరోగ్యానికి మంచిది కాదు.

### ఉల్లిపాయ


ఫ్రిడ్జ్‌లో ఉల్లిపాయలు పెడితే తేమకి తడిగా మారుతాయి. దీంతో వండిన కూరలు రుచి తగ్గడంతో పాటు ఆరోగ్యానికి హానికరమని నిపుణులు చెబుతున్నారు.

### వెల్లుల్లి

వెల్లుల్లిని ఫ్రిడ్జ్‌లో పెట్టకూడదు. చల్లని ఉష్ణోగ్రత వల్ల తొందరగా చెడిపోతాయి. ఇలా పాడైన వెల్లుల్లిని తింటే ఆరోగ్యం క్షీణిస్తుంది.

### అరటిపండ్లు

ఫ్రిడ్జ్‌లో పెట్టిన అరటి పండ్లను తినడం వల్ల అనారోగ్య బారిన పడతారు. ఉష్ణోగ్రత వల్ల తొందరగా అరటిపండ్లు నల్లగా అయిపోతాయి. అరటిపండ్లు బయట ఉంచిన రెండు నుంచి మూడు రోజుల వరకు తాజాగా ఉంటాయి.





# కల్తీనూనెను ఎలా గుర్తించాలి?



**తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందన్న వార్తలు వచ్చినప్పటి నుంచి జనంలో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. అసలు రోజూ వాడుకుంటున్న నూనె అసలైనదా? లేక కల్తీదా? ఇలా రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెలిసి చేసినా తెలియక చేసిన తప్ప తప్పే. దేవుడి ప్రసాదాన్నే కల్తీ చేసిన కేటుగాళ్లు.. మనం కొనుగోలు చేసే నూనెలను కల్తీ చేయకుండా ఉంటారా అనే సందేహం ప్రతి ఒక్కరినీ వెంటాడుతోంది.**

### జంతువుల కొవ్వే చీప్

ఈ రోజుల్లో ఏది అసలు.. ఏది నకిలీ అని గుర్తించడం కష్టమే. ఇప్పుడు మార్కెట్లో లభ్యమవుతున్న నెయ్యి, నూనెలను చెక్ చేసినా.. షాకింగ్ రిపోర్టులు రావచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేందుకు కొన్ని సంస్థలు అడ్డదారులు తొక్కుతున్నాయి. చీప్‌గా వచ్చే జంతువుల కొవ్వులను నూనెల్లో కలుపుతున్నారు. అదేంటీ.. మార్కెట్లో, మటన్, బీఫ్‌లు అంతేసి ఖరీదు ఉంటాయి. అలాంటిది.. వాటి కళేబరాలతో తయారు చేసే నూనెలు కూడా అంతే ఖరీదు ఉండాలి కదా అని కొందరు లాజిక్కులు చెప్పినా నమ్మకండి. ఎందుకంటే.. ఆ నూనెల తయారీకి ఎక్కువ శాతం వాడేది బయట అనాథగా చచ్చిపోయే వివిధ జంతువుల మాంసాన్ని. నెయ్యి లేదా నూనెల్లో పంది కొవ్వు అవశేషాలు ఉన్నాయంటే.. తప్పకుండా అవి చనిపోయిన వాటి నుంచి తీసిందే కావచ్చు. ప్రత్యేకంగా వాటిని పెంచి, వధించి నూనెలు తయారు చేసే ఛాన్సే ఉండదు.

### ఎలా తయారు చేస్తారు?

చాలామంది జబ్బు పడిన లేదా ఒట్టిపోయిన (పాలు ఇవ్వలేని) ఆవులు, గేదేలను తక్కువ రేటుకు విక్రయిస్తుంటారు. మరికొందరు రోడ్డు ప్రమాదాలు, లేదా జబ్బులతో చనిపోయే జంతువుల కళేబరాలను సేకరిస్తుంటారు. వాటిని ఇలాంటి నూనెల తయారీ సంస్థలకు విక్రయిస్తారు. వారు ఆ కళేబరాలను ముక్కలుగా చేస్తారు. తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతల వద్ద వాటిని మరిగిస్తారు. ఆ వేడికి మాంసానికి ఉండే కొవ్వు మొత్తం నూనెలా తయారవుతుంది. దాన్ని ప్రత్యేక పాత్రల్లోకి తీసుకుని, శుద్ధి చేసి.. స్మెల్ రాకుండా రసాయనాలతో ప్రోసెస్ చేస్తారు. పూర్తిగా అవి నూనె తరహా రంగును పొందిన తర్వాత.. ప్యాకెట్లు, టిన్నుల్లో వేసి విక్రయిస్తారు. కొన్ని సంస్థలు బ్రాండెడ్ సంస్థల స్టిక్కర్లు వేసి మరీ విక్రయిస్తాయి. ఇలాంటి సంస్థలు దేశవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అయితే, ఇదంతా గుట్టుచప్పుడుగా సాగిపోయే ప్రక్రియ. అవన్నీ బయటకు సాధారణ నూనె కర్మాగారాలుగా కనిపిస్తాయి. కానీ లోపల జరిగేది మాత్రం ఇది.

### కల్తీ ఎలా గుర్తించాలి?

ఇలాంటి నకిలీలను గుర్తించడం కొంచెం కష్టమే. అయితే, ఆహార నిపుణులు తెలిసిన వివరాల ప్రకారం.. స్వచ్ఛమైన నూనెలను మరిగిస్తే పొంగు రాదు. జంతువుల కళేబరాలతో తయారు చేసిన నూనెలను మరిగిస్తే మాత్రం పొంగు వస్తుంది. అంతేకాదు.. దుర్వాసన కూడా వస్తుంది. ఒక వేళ మీరు కొనుగులు చేసిన నెయ్యి, నూనెల నుంచి స్వచ్ఛమైన వాసన రానట్లయితే.. తప్పకుండా అనుమానించాల్సిందే. ఇలాంటి కల్తీ నూనెలు వాడితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్త. నూనె, నెయ్యిలను చాలా రకాలుగా కల్తీ చేస్తుంటారు. ఒక వేళ మీరు వాడుతున్న నెయ్యి నాణ్యతను పరిశీలించాలి అనుకుంటే.. ఈ కింది లింక్ క్లిక్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోండి.







# అల్లు అర్జున్ ‘పుష్ప 2’లో ‘యానిమల్’ నటుడు!

అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘పుష్ప 2’. తాజాగా తన పాత్రకు సంబంధించి షూటింగ్ పూర్తయిందని తెలియజేస్తూ నటుడు బ్రహ్మాజీ ఓ ఫొటో పంచుకున్నారు. అందులో బ్రహ్మాజీ, సుకుమార్, మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్‌తోపాటు ‘యానిమల్’ ఫేమ్ సౌరభ్ సచ్‌దేవ కనిపించారు. బ్రహ్మాజీ పోస్ట్‌పై స్పందించిన నెటిజన్లు, సినీ అభిమానులు ‘సుకుమార్ భారీగా ప్లాన్ చేస్తున్నారు’ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ‘యానిమల్’లో బాబీ దేవోల్‌కు సోదరుడిగా నటించి ఆకట్టుకున్నారు సౌరభ్.

**50 రోజుల్లో బాక్సాఫీసు ముందుకు..**

డిసెంబరు 6న సినిమా విడుదల కానుందని గుర్తుచేస్తూ టీమ్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ‘‘పుష్ప: ది రూల్’ ఫస్ట్ షో ఎక్కడ చూడబోతున్నారు?’’ అంటూ అభిమానులను ఉత్సాహపరిచే ప్రయత్నం చేసింది. ‘పుష్ప’ పార్ట్ 1 మంచి విజయం సాధించడం, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డు రావడంతో పార్ట్ 2పై అంచనాలు తారస్థాయికి చేరాయి. దాంతో, ‘పుష్ప 2’ కథకు మరిన్ని హంగులు జోడించి సుకుమార్ తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు, తాను ఫస్టాఫ్ చూశానని, అదిరిపోయిందని.. ప్రతి సన్నివేశం ఇంటర్వెల్‌లా ఉంటుందంటూ ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలోనూ ఎస్పీ భన్వర్ సింగ్ షెకావత్‌గా ఫహాద్ ఫాజిల్, శ్రీవల్లిగా రష్మిక సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ‘సూసేకి’, ‘పుష్ప పుష్పరాజ్’ పాటలు యూట్యూబ్‌లో రికార్డు స్థాయిలో వ్యూస్ సొంతం చేసుకున్నాయి.



## మరోసారి మాస్ కాంబో.. ఈసారి ‘అఖండ’ తాండవమే..


బోయపాటిబాలకృష్ణ (Balakrishna) సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. వీళ్లిద్దరి కాంబోలో వచ్చిన ‘సింహ’, ‘లెజెండ్’, ‘అఖండ’.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ‘అఖండ’ బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీంతో వీళ్లిద్దరి తర్వాత ప్రాజెక్ట్‌పై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పుడు మరోసారి ఈ కాంబో రిపీట్ కానుంది. ‘అఖండ 2 తాండవం’ పేరుతో సీక్వెల్ తెరకెక్కనుంది. టైటిల్ పోస్టర్‌ను నిర్మాణసంస్థ తాజాగా విడుదల చేసింది.

## ప్రభాస్ బర్త్ డే స్పెషల్.. థియేటర్లలో ఆ సినిమా చూసేయండి

టాలీవుడ్‌లో ఇటీవల ఎక్కువగా రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. స్టార్ హీరో బర్త్ డే రోజు వస్తే చాలు హిట్ సినిమాలు థియేటర్లో సందడి చేస్తున్నాయి. గతంలో మహేశ్‌బాబుతో పాటు పలువురు హీరోల సినిమాలు బిగ్ స్క్రీన్‌పై సందడి చేశాయి. ఇకపోతే ఈనెల రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్ డే రానుంది. ఈనెల 23న ఆయన పుట్టిన రోజు జరుపుకోనున్నారు.








## సిటాడెల్.. సిరీస్‌కు అదే హైలైట్: వరుణ్ ధావన్

స్టార్ హీరోయిన్ సమంత, బాలీవుడ్ హీరో వరుణ్‌ధావన్ కలిసి నటించిన వెబ్ సిరీస్ ‘సిటాడెల్: హనీ బన్ని’. తాజాగా దీని ట్రైలర్ విడుదలైంది. దీంతో ఈ సిరీస్‌లో ఎంతో ఆసక్తికరమైన ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశానికి సంబంధించిన విశేషాలు మరోసారి వైరల్‌గా మారాయి. గతంలో ఈ సిరీస్ బృందం ఓ సందర్భంలో మాట్లాడుతూ ఇందులో క్లైమాక్స్ మరోస్థాయిలో ఉంటుందని తెలిపింది. ఆ యాక్షన్ సన్నివేశం సిరీస్ మొత్తానికి హైలైట్‌గా నిలుస్తుందని వివరించింది. ట్రైలర్ లాంచ్ సందర్భంగా వరుణ్ మరోసారి దీని గురించి ప్రస్తావించారు. ‘‘ఈ సిరీస్‌లో ఓ యాక్షన్ సన్నివేశం కోసం నేను, సమంత అవిశ్రాంతంగా పనిచేశాం. ఎంతో కష్టపడ్డాం. ఆ సన్నివేశం 11 నిమిషాలు ఉంటుంది. సింగిల్ టేక్‌లో ఎలాంటి కట్స్ లేకుండా దాన్ని చిత్రీకరించాం. ఇది సిరీస్ క్లైమాక్స్‌లో వస్తుంది. కచ్చితంగా ఎంతో ఉత్కంఠ కలిగిస్తుంది’’ అని వరుణ్ అన్నారు. దీంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.

## గౌతమ్ తిన్ననూరి కొత్త సినిమా.. టైటిల్ ఏంటో తెలుసా..?

‘జెర్సీ’తో ప్రేక్షకుల మది గెలుచుకున్నారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి). 2019లో విడుదలైన ఈ సినిమాతో దర్శకుడిగా ఆయన మంచి పేరు సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇది చిత్రీకరణ దశలో ఉండగానే.. ఆయన మరో ప్రాజెక్ట్ ప్రకటించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇది రూపుదిద్దుకోనుంది. నూతన నటీనటులతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి ‘మ్యాజిక్’ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అనిరుధ్ స్వరాలు అందించనున్నారు. నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. బుధవారం అనిరుధ్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర నిర్మాణసంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా టైటిల్ పోస్టర్ షేర్ చేసింది. డిసెంబర్ 21న ఇది విడుదల కానుందని ప్రకటించింది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657